జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 12-9-2025 పేజీలు : 9



# వర్షం బీభత్సం

- ఇండ్లలోకి చేరిన వరద నీరు
- లోతట్టు ప్రాంతాల్లో రెస్క్యూ టీం ఆపరేషన్
- పునరావాస కేంద్రాలకు వరద బాధితులు
- సుమారు రెండు గంటల పాటు కుండపోతగా వర్షం

హుజురాబాద్, సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి : ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి హుజురాబాద్ తడిసి ముద్దయింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకొని తీవ్ర ఎదుర్కొన్నారు. సుమారు రెండు గంటల పాటు కుండపోతగా కురిసిన వర్షానికి వరద నీరు చేరాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల ను కాపాడేందుకు మున్సిపాలిటీ, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. గాంధీనగర్, విద్యానగర్, కాకతీయ కాలనీ, ప్రతాపవాడ, కిందివాడ, బండ అంకుస్ వాడ, మామిండ్లవాడ లోని ఇండ్లలోకి పూర్తిగా వరద చేరింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది సకాలంలో స్పందించి వరదల్లో చిక్కుకుపోయిన కాలనీవాసులను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడికి తరలించారు. పట్టణంలోని ప్రతాప సాయి గార్డెన్స్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వరద బాధితులను తరలించారు.

**నాలాల కబ్జా కారణంగానే వరదలు**

పట్టణంలోని పలు కాలనీల్లో నాళాలు కబ్జా చేయడం కారణంగానే ఇండ్లలోకి వరద నీరు చేరిందని వరద బాధితులు ఆరోపిస్తున్నారు. సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ సైతం హుజురాబాద్ లో లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే వరద నీరు ఇండ్లలోకి చేరుతుందని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధించాలని పలువురు కోరారు.





# మినీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

- నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి
- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి
- భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మల్లాపూర్ సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి: పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగతా 9లో...





# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

- ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లతో పిల్లల వ్యక్తిగత అభివృద్ధి
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మిగతా 7లో...

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఆలస్య రుసుము తో ఈ నెల 20 వరకు అవకాశం**

**పదవ తరగతి, ఇంటర్ కి అవకాశం**

**మండల విద్యాధికారి హేమలత**

**జమ్మికుంట, సెప్టెంబర్11 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ప్రవేశాలకు గడువు కు సెప్టెంబర్12 అని జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత పేర్కొన్నారు. మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ... ఓపెన్ స్కూల్ లో 10 వ తరగతి, ఇంటర్ కి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అవకాశం ఉందని అన్నారు. ఇప్పటి వరకు ఇంటర్ లో 253 మంది, 10వ తరగతి లో 141 మంది విద్యార్థులు అడ్మిషన్లు అయినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆలస్య రుసుము తో ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. 10వ తరగతి అడ్మిషన్ కి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం పాఠశాల నుండి లేదా తహశీల్దార్ ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. ఇంటర్ కి 10వ తరగతి అర్హత ఉండాలని అన్నారు..వివరాలకు కోఆర్డినేటర్ సతీష్ 9391183129 ని సంప్రదించాలని అన్నారు.



# ధర్మారం గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కొనరావుపేట: సెప్టెంబర్.11(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలోని ధర్మారం గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా తీగల వెంకటి గౌడ్,ప్రధాన కార్యదర్శి వెంగలి బుగ్గయ్య గౌడ్,ఉపాధ్యక్షులు పొన్నం పర్శరాములు గౌడ్,సంయుక్త కార్యదర్శులుగా తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎదురుగట్ల మహేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతీ బూత్ లో జెండా ఎగురవేయాలి

**సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతీ బూత్ లో జాతీయ జెండా ను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో గురువారం మండల కార్యశాల ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ సేవా పక్వాడ్ సెప్టెంబర్ 17 న నిర్వహించే కార్యక్రమాల విషయం పార్టీ సూచనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని పేర్కొన్నారు. సేవా పక్వాడ్ కార్యక్రమాల పరంగా రక్తదానాలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించే విదంగా కార్యకర్తలు రూపకల్పన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్ ఎర్రోజు లక్ష్మణ్, కార్యకర్తలు బుర్ర శ్రీనివాస్ గౌడ్,జంగ సునీల్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కామెర వెంకటేష్,మేకల అనిల్,తమ్మనివేణి మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీవీ ముక్త్ గ్రామపంచాయతీలను చేద్దాం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు లో భాగంగా టిబి రహిత గ్రామపంచాయతీ చేయుటకు జిల్లాలోని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు , సెక్రటరీస్ మరియు మండల ప్రజా పరిషత్ అధికారులకు అవగాహన కల్పించడం అయినది. దీనిలో భాగంగా ఒక గ్రామాన్ని టీవీ రహిత గ్రామం చేయడం కోసం చేయవలసిన ఆరు ఇండికేటర్స్ గురించి జిల్లా వైద్యాధికారి అవగాహన కల్పించారు మరియు టీబీ వ్యాధి లక్షణాలు, టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి, టీబీ వ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దానికి సంబంధించిన ట్రీట్మెంట్ వివరాలు, ప్రభుత్వం నుండి లభించే సదుపాయాలు మరియు టీబీ ముక్త్ గ్రామపంచాయతీలుగా చేయుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించమని తెలిపారు గ్రామాలలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా టిబి వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజలకు ఉన్న అపోహలు తొలగించడం ఆరోగ్య శాఖ వారితో కలిసి చేసే కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు గత సంవత్సరం సెప్టెంబర్ మాసం నుండి మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి సబ్ సెంటర్ నుండి ఇద్దరు టి బి చాంపియన్లను గుర్తించి వారి ద్వారా ఆ సబ్ సెంటర్ పరిధిలోని ప్రజలకు టిబి వ్యాధి పైన అవగాహన కల్పించడం ద్వారా ప్రజలలో ఉన్నటువంటి భయాలు అపోహలు తొలగిపోయి అనుమానం ఉన్నవారు టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి షర్ఫుద్దీన్, జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత మరియు ఇంపాక్ట్ ఇండియా ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన యూరియా ఏం చేసారు

**రైస్ మిల్ గోదాం ను తనికీ చేసిన బీజేపీ కార్యకర్తలు**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి):** తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ లోని ఒక రైస్ మిల్ లో అక్రమ యూరియా నిల్వలున్నట్లు సమాచారం తెలుసుకున్న బీజేపీ నాయకులు గురువారం సంబందిత రైస్ మిల్ గోదాం లో తనికీ లు చేసారు.వందల కొద్దీ లారీలతో యూరియా బస్తాలను గోదాం లో నిల్వ చేసిప్పుడు గమనించిన రైతుల అనుమానాల నివృత్తి కి అధికారుల ద్వారా సమాధానం రాకపోవడం తో తమకు తెలపడంతో గోదాం లో తనికీ లకు వచ్చినట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. రైస్ మిల్ లో అక్రమంగా యూరియా ఉన్నట్లయితే తాళాలు పగులగొట్టయినా రైతులకు యూరియాను పంపిణీ చేసేవారమని పేర్కొన్నారు.యూరియా నిల్లపై తనికీ కోసం వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు,వ్యవసాయ శాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఇన్నిరోజులుగా అక్రమంగా నిలువ చేసిన యూరియా ను ఏం చేశారని ప్రశ్నించారు. ఇట్టి యూరియా ను ఎక్కడెక్కడికి పంపిణీ చేశారో అధికారులు లెక్కలతో సహా వివరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,ఎర్రోజు లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,కోతి రాజు,పోలం మల్లేశం, జాడి రాజు,మేకల అనిల్,శాబోలు గణేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏబీవీపీ



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని గురువారం ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ లోపల్లి రాజు రావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు పెడింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం తో అనేక మంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువుకు దూరమైన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నిలబడి ఉన్నది ఎంతో ఇబ్బంది పడుతున్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు శిథిలావస్థలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకులకు వెంటనే పక్కభవనాలు కట్టించాలని లని డిమాండ్ చేశారు లేని సందర్భంలో రాష్ట్రంలో నీ ఎమ్మెల్యే మంత్రులను తిరగకుండా ఎక్కడికి అక్కడ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాలోనీ పాఠశాలలో మరియు హాస్టలను సందర్శించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు లేని సందర్భంలోజిల్లాలో పర్యటనను ఆయన పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి విద్యార్థుల బాధలు వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్11( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు... కళాశాలలోని డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే పార్టీని ఏర్పాటుచేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కళాశాలకు, గురువులకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకుని రావాలన్నారు. ఈ ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా బచ్చు భాస్కర్ మాట్లాడుతూ... జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చాలా ప్రాముఖ్యత ఉందని ఎందరో మహానుభావులు ఇదే కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత పదవులలో ఉన్నారని అన్నారు... ప్రతి రంగంలో ఈ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని ప్రస్తుత విద్యార్థులు కూడా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కళాశాలలో ఉచిత మధ్యాహ్న




భోజనం ఏర్పాటు చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫ్రెషర్స్ డే పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, ఆట పాటలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్గణేష్ , అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**జమ్మికుంట, సెప్టెంబర్11 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం వెంకటేశ్వరపల్లి లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 58 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 5 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు.హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామములో డాక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 113 మంది గ్రామస్తులకి మందులు పంపిణీ చేయడం జరిగింది. 5 గురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని ధర్మారం ఎస్సీ కాలనీలో డాక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నిర్వహించి 52 మంది కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ దిలీప్ కుమార్,డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ సదానందం, ఏఎన్ఎంలు రజిత,సావిత్రి,సరళ, కవిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 11:(ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండలం వేణుగోపాల్ పూర్ మాజీ సర్పంచ్ పీసు మల్లా రెడ్డి కుమారుడు, సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ పరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని



భరోసా ఇచ్చారు.పరామర్శించిన వారిలో మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, జిల్లా సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ పాక్స్ చైర్మన్ పబ్బతి విజేందర్ రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మీరాల భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ అంజయ్య గౌడ్, సురభి నవీన్ రావు, గణప మదన్ రెడ్డి, మోతె మహేష్, రంగయ్య, చీమల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# అటవీ అమరవీరులకు జోహార్లు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-11:**
అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమర వీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శభాష్ ఆటోడ్రైవర్

- ఆటోలో బంగారు నగల బ్యాగ్ మరచి వెళ్లిన మహిళ
- తిరిగి అప్పగించిన ఆటోడ్రైవర్ రాజేందర్
- ఆటో డ్రైవర్ ను సత్కరించిన పోలీస్ కమిషనర్



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి:**కరీంనగర్ లో ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. తన ఆటోలో ప్రయాణికురాలు మరిచిపోయిన బంగారు నగలున్న బ్యాగును తిరిగి అప్పగించి శభాష్ అనిపించుకున్నాడు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్ (40),తన నిజాయితీని చాటుకున్నాడు.ఈ నెల 7న వేములవాడ నుండి కరీంనగర్ కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్ ను ఆటోలో మరిచి దిగి వెళ్లి పోయింది.బ్యాగ్ ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దించిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్ ను అప్పగించాడు .బ్యాగ్ లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు కొంత నగదు ఉన్నట్లు మహిళ తెలిపింది,తన కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉన్నందున ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్.గురువారం కమీషనర్ కార్యాలయానికి పిలిపించి శాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మద్దెల రాజేందర్,పడాల రాజమౌళి తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల( ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11):** సిరిసిల్ల పట్ట ణంలో గీతా నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం రోజు సాయంత్రం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా మండలంలోని ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులకు మండల స్థాయి అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మండల విద్యాధికారి దూసరగపతి, పాఠశాల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సకినాల శ్రీనివాస్, శారద, మోతే లాల్, భాగ్యరేఖ, శ్రీనివాస్, పాముల దేవయ్య గౌడ్, వివిధ ఉపాధ్యాయ సంఘా ల నాయకులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి దామోదర్, భూపతి సీఆర్పీలు దేవేందర్, రవికిరణ్ ఉపేందర్,వెంకట్ స్వామి, సలీం అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# యూరియా కొరత కేంద్రానిదితప్పు కాదు

**రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే**

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11:** తెలంగాణ రైతులకు యూరియా అందించడం కేంద్ర ప్రభుత్వం తప్పు లేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టడం సరికాదని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గురువారం రోజున విమర్శించారు ఆయన ప్రజా జ్యోతి విలేకరితోతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రంలో ఎంత మంది రైతులు ఉన్నారు ఎంత విస్తీర్ణం ఉంది ఎంత యూరియా అవసరం అనే జాబితా లేక యూరియా కొరత తెలంగాణలో ఏర్పడిందని దీన్ని రైతులు గమనించాలని సూచించారు రైతులు యూరియాతో రాజకీయం చేయవలసిన పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని సూచించారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

**కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**
**లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది**
**రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే..**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 11: రాజీమార్గం రాజమార్గమని,కక్షలు, కార్పణ్యాల తో ఏమీధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. ఈ మేరకు సిపి గురువారంరోజున పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులతో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## దివ్యాంగులకు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**చిగురుమామిడి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):**



యూత్4 ఫౌండేషన్ సంస్థ సహకారంతో దివ్యాంగులకు కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్,మోరే కృష్ణ, తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపాధిపై ఉచిత శిక్షణ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు కంప్యూటర్,టైలరింగ్,ఎలక్ట్రీషన్, ప్లంబింగ్, బ్యూటీషన్ తదితర కోర్సుల్లో 30రోజులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు వివరించారు.కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేస్తామని కోర్సును బట్టి లోన్,వృత్తి సామాగ్రిని అందజేస్తామని అన్నారు.దివ్యాంగులు ఈ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అర్హులని, దరఖాస్తు చేసుకోవడానికి చిగురుమామిడిమండల కేంద్రంలోని కే.డి.సి.సి బ్యాంక్ సమీపంలోని యూత్4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో ఫోన్ నెంబర్ 9281152803ను సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో నాలుగు మండలాల కోఆర్డినేటర్ చల్లూరి రాజు,గూడ లక్ష్మి, మాతంగి సాయి చరణ్,పాశం ఎల్లయ్య,మల్లీ ట్రైనర్ రహీం,గ్రామంలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వెదురుగట్ట లో మెగాహెల్త్ క్యాంప్

**చొప్పదండి, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం వె దురుగట్లలో మండల వైద్యాధికారి కీర్తన ఆధ్వర్యం లో గురువారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎక్స్ రే, ఎకో, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి కీర్తన మాట్లాడుతూ విష జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. జ్వరం, జలుబు ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన చికిత్స పొందాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు కూడా జరుగుతున్నాయని, గత తొమ్మిది నెలల్లో 27 సాధారణ ప్రసవాలు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. 13 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ప్రోగ్రాముని వినియో గించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ వెంకటస్వామి, సూపర్వైజర్ శ్రీదేవి ,జకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ గుండారం రైతులు యూరియా కొరకు సిరిసిల్ల కామారెడ్డి రోడ్డుపై ధర్నా..

**ఎల్లారెడ్డిపేట(ప్రజాజ్యోతి(సెప్టెంబర్10)::**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గుండారం గ్రామాల రైతులు కదా 24 రోజులకి యూరియా కొరకు ఎదురుచూస్తూ విసిగి చెంది గురువారం ఉదయం కామారెడ్డి సిరిసిల్ల రోడ్డుపైన ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రైతులు యూరియా కోసం డీడీలు కట్టి 24 రోజులైనా ప్రభుత్వం వ్యవసాయ అధికారు సరఫరా చేయకపోవడంతో ధర్నా చేశామని గ్రామ రైతులు తెలిపారు .బి ఆర్ఎస్ జిల్లా నాయకులు అంది సుభాష్ ,గుండారం మాజీ సర్పంచ్లు సతీష్ రావు ,భూక్య శంకర్, మాజీ ఎంపిటీసీ వరద బాబు, బాబు ,ఏనుగుల నరేష్ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతయ్య నాయక్, తిరుపతి , నాగరాజు వందమంది రైతులు పాల్గొన్న పాల్గొన్నారు. స్పందించిన వ్యవసాయ అధికారి రాజశేఖర్ ఈరోజు మధ్యాహ్నం వరకు తిమ్మాపూర్ పంపించినట్లు పంపించినట్లు తెలిపారు.

# ఖాతాల్లో రుణమాఫీ నిధులను జామా చేయాలనీ వినతి

**- బ్యాంకు అధికారులు చేసిన తప్పదని సరిచేయండి - కేడీసీసీబీ చైర్మన్ కోడూరి నీ కలిసిన రైతులు**

**రామగిరి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :**




రైతు రుణమాఫీ లబ్దికి ఎంపికైనప్పటికీ, బ్యాంకు సిబ్బంది తప్పిదం వల్ల ఖాతాలో నిధులు జమ కాక, గత సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్న సెంటినరీ కాలనీ శాఖ కేడీసీసీ బ్యాంక్ ఖాతాదారులైన రైతులు గురువారం కరీంనగర్ లో కేడీసీసీబీ చైర్మన్ కోడూరి. రవీందర్ రావునీ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకానికి అర్హులమైనప్పటికీ, బ్యాంక్ అధికారుల తప్పిదం వల్ల లబ్ధిపొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు చేసిన తప్పిదాన్ని సరిచేసి తమ ఖాతాల్లో రుణమాఫీ నిధులను జమ చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# దీపావళి పటాకుల దుకాణాలకు తాత్కాలిక లైసెన్స్

**లైసెన్స్ల కోసం ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోండి**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 11,(ప్రజాజ్యోతి:**



దీపావళి సందర్భంగా తాత్కాలిక పటాకుల విక్రయ దుకాణాల లైసెన్స్ల కోసం ఈ నెల 24వ తేదీలోగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆ తరువాత దరఖాస్తులు స్వీకరించరని నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.ఈ సందర్భంగా గురువారం కమిషనరేట్ కార్యాలయంలో సీపీ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో నియమ నిబంధనలు,రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అనంతరం ఆ ప్రాంతంలోని భద్రత చర్యలు పరిశీలించి, అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యాపారులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, వారి పదవ తరగతి మెమో రూ.6వందల చలాన్ ను జతచేస్తూ, ఐదు సెట్స్ ల జిరాక్స్ కాపీలను ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.నిర్దేశించిన ప్రాంతాల్లో కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాలు,వివిధ దుకాణాల్లో బాణసంచా విక్రయాలకు పాల్పడితే వ్యాపారులపట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# దివ్యాంగులకు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**చిగురుమామిడి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):**



యూత్4 ఫౌండేషన్ సంస్థ సహకారంతో దివ్యాంగులకు కరీంనగర్జిల్లాలోనిఎనిమిదిమండలాలలోఉచితశిక్షణ,ఇవ్వనున్న ట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్,మోరే కృష్ణ, తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపాధిపై ఉచిత శిక్షణ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగావారుమాట్లాడుతూదివ్యాంగులకుకంప్యూటర్,టైలరిం గ్,ఎలక్ట్రీషన్,ప్లంబింగ్,బ్యూటీషన్ తదితర కోర్సుల్లో 30రోజులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు వివరించారు.కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేస్తామని కోర్సును బట్టి లోన్,వృత్తి సామాగ్రిని అందజేస్తామని అన్నారు.దివ్యాంగులు ఈ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అర్హులని,దరఖాస్తు చేసుకోవడానికి చిగురుమామిడిమండల కేంద్రంలోని కే.డి.సి.సి బ్యాంక్ సమీపంలోని యూత్4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో ఫోన్ నెంబర్ 9281152803ను సంప్రదించాలన్నారు.ఈఅవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కోఆర్డినేటర్ చల్లూరి రాజు,గూడ లక్ష్మి, మాతంగి సాయి చరణ్,పాశం ఎల్లయ్య,మల్లీ ట్రైనర్ రహీం,గ్రామంలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

### చౌక ధరల దుకాణం (రేషన్ షాప్)ను

# ఎస్సీలకు కేటాయించాలి

### తహశీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేత



వీర్నపల్లి సెప్టెంబర్-11 (ప్రజాజ్యోతి)
వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్న పల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో రెండవ రేషన్ షాపు చౌక ధరల దుకాణాన్ని కేవలం ఎస్సీలకు మాత్రమే కేటాయించాలని ఈరోజు గర్జనపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ వీర్నపల్లి మండలంలో ఒక్క షాపు కూడా విద్యార్థులకు కేటాయించలేదు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గర్జనపల్లిలో చౌక ధరల దుకాణం(రేషన్ షాప్) విద్యార్థులకు మాత్రమే కేటాయించాలని సంఘం సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, సభ్యులు దోమకొండ భూమరాజు, గజ్జెల భూమరాజు లింగంపల్లి శంకర్ కొనసాగుతున్నారు.

# వృత్తి శిక్షణ అభ్యర్థులకు పరీక్షలు

### సర్టిఫికెట్లు అందజేసిన ఆర్జీవన్ జీఎం



గోదావరిఖని, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)
గోదావరిఖని ఆర్‌సిఓఏ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి ఆర్జీవన్,హైదరాబాద్‌కు చెందిన ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన అభ్యర్థులకు గురువారం పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్జీ1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్,ఆర్జీ1సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అభ్యర్థులకు పరీక్ష పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా చదువుతో పాటు ప్రతి ఒక్కరు వృత్తి శిక్షణలో నేర్చుకొని ప్రావీణ్యం సాధించి సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొలోపాలని సూచించారు.వృత్తి శిక్షణలో నేర్చుకుని పరీక్షలు రాసిన వారికి సర్టిఫికెట్స్ కూడా త్వరలోనే ఇవ్వనున్నట్లు తెలిపారు.581 మందికి గాను 403 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని వెల్లడించారు. సామాజిక భాధ్యత,స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతులు,మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు వివిధ వృత్తి శిక్షణ తరగ తులను నిర్వహించినట్లు చెప్పారు.టైలరింగ్, మగ్గంవర్క్స్,బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులలో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి,సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ హన్మంతరావు,లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష,ఖాధీ గ్రామోద్యోగ మహ విద్యాలయ కో-ఆర్డినేటర్ డి.శివకుమార్,సేవ సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి పాల్గొన్నారు.

# 11 ఏళ్లుగా మోదీ సర్కార్ కు అండగా నిలిచిన దేశ ప్రజలు

**ప్రధాని మోదీ నాయకత్వానికి జై...**

**మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ స్థిరంగా నిలబడింది...**

**దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను ధీటుగా ఎదుర్కొని నిలిచిన మోది సర్కార్...**

**కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వాన్నికదిలించలేకపోయారు. కానీ పొరుగు దేశాల ప్రభుత్వాలు కుట్రలకు బలైపోయాయి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి)
పొరుగు దేశాలైన శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ , నేడు నేపాల్ దేశాలు ఆయా దేశ అంతర్గత శత్రువులు , విదేశీ కుట్రలకు బలైపోయి ప్రభుత్వాలను కోల్పోయా యని, భారతదేశంలో మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా 11 ఏళ్లుగా ప్రతిపక్షాలు, దేశ వ్యతిరేక అంతర్జాతీయ శక్తులు అనేక కుట్రలు ,కుతంత్రాలు చేసిన ప్రజలంతా అండగా నిలిచి, మోడీ నాయకత్వానికి జై కొడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయవంత పాలన దేశ వ్యతిరేక శక్తులకు మింగుడు పడడం లేదన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో అక్రమ కార్యక్రమాలకు తెరలేపి, అశాంతిని సృష్టించాలనుకున్న వాటన్నింటినీ మోడీ సర్కార్ సమర్థవంతంగా ఎదుర్కొని స్థిరంగా నిలబడిందన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ ప్రపంచంలోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. ముఖ్యంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. కొన్ని దేశాలు యుద్ధాల బాట పడితే, మరికొన్ని అంతర్జాతీయ విదేశీ శక్తుల కుట్రల కు బలైపోతున్నాయన్నారు. ముఖ్యంగా శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాలు శాంతియుత నిరసనలు, ఆందోళన ముసుగులో ప్రభుత్వాలు పడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాయన్నారు. మోడీ ప్రభుత్వాన్ని కూల్చడానికి దేశ వ్యతిరేక శక్తులు 11 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేసినా విఫలమయ్యారని తెలిపారు. ముఖ్యంగా ఈ 11 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్ ప్రభుత్వం కూలింది, నేపాల్ లో అల్లరి చేలరే గుతుంది , జపాన్ ప్రధాని రాజీనామా చేశారు, 11 ఏళ్లలో పాకిస్తాన్ కు ఆరుగురు ప్రధానులు, యూకే లో 5పీఎంలు, యుఎస్ లో 4అధ్యక్షులు , శ్రీలంకలో 4 అధ్యక్షులు, ఫ్రాన్స్ ఇద్దరు అధ్యక్షులు వంటివి జరిగాయని , ఆ దేశాల్లో జరిగిన ప్రభుత్వాల మార్పులకు గల కారణాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. ప్రధానంగా సిఏఏ వ్యతిరేక నిరసన, నకిలీ రైతు నిరసన , అగ్ని వీర్ నిరసన , వక్ఫ్ సవరణ నిరసన లు మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా జరిగాయన్నారు. ఆయా ఆందోళన సమయాల్లో ఆందోళన కారులు ఎంత రెచ్చగొట్టినా , విధ్వంసం సృష్టించిన ఒక్క తూటా పేల్చకుండా సమయమనంతో మోడీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి అనవసర రాద్ధాంతం చేసిందని , ఇవన్నీ కూడా మోడీ ప్రభుత్వం పై దురుద్దేశంతో ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్న కార్యక్రమాలేనని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పనితీరు కొన్ని అంతర్జాతీ య, దేశీయ వ్యతిరేక శక్తులు జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నాయ న్నారు . దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన శాంతి నిరసనలు, ఆందోళనల ముఖ్య ఉద్దేశం దేశ ప్రజలందరికీ అర్థమైందన్నారు. అధికారం కోసం అడ్డదారులు వెతుక్కుంటున్న ప్రతిపక్షానికి,భారత్‌ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలనుకుంటున్న విదేశీ శక్తుల విషయంలో మోడీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తు, దేశాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలందరూ అంతర్జాతీయ , దేశీయ వ్యతిరేక శక్తుల కుయుక్తులను అర్థం చేసుకొని మోదీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# యూరియా సరఫరాలో నిర్లక్ష్యం



కోనరావుపేట: సెప్టెంబర్.11(ప్రజా జ్యోతి)
యూరియా సరఫరా చేయడంలో సొసైటీ నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు ఎర్రవెల్లి నాగరాజు ఆరోపించారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని కొలనూరు సింగిల్ విండో గోదాం వద్ద సిపిఎం పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుద్దాల గోదాంలో 270 యూరియా బస్తాలు వచ్చి వారం రోజులు గడు స్తున్న సొసైటీ నిర్వాహకులు రైతులకు పంపిణీ చేయకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒకవైపు యూరియా దొరక రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే యూరియా వచ్చిన పంపిణీ చేయకపోవడం సొసైటీ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. గోదాంలో నిల్వ ఉంచిన యూరియాను వెంటనే రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని, యూరియా సరఫరాకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని లేదంటే గ్రామస్థాయి నుండి రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాసం సురేష్, అనుముల లచ్చయ్య, వీరయ్య, భద్రయ్య,రాములు,పరశు రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి బహిరంగ సభను

# విజయవంతం చేయాలి



కోనరావుపేట: సెప్టెంబర్.11(ప్రజాజ్యోతి)
కామారెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈ నెల 15న కామారెడ్డి జిల్లాలో జరిగే బీసీ గర్జన సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.42 శాతం రిజర్వేషన్ ను కేంద్రం వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి బీసీలంతా ఏకం కావాలన్నారు.దీనికి మహిళలు ,యువకులు ,నాయకులు తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,మాజీ జడ్పీటిసి గొట్టె రుక్మిణి, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్,నాయకులు రాస రవీందర్ రెడ్డి, నందు గౌడ్, సత్యం, మనోజ్, కాశీరాం ,నాలుక సత్యం ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తా

## - ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్ - ప్రధాన కార్యదర్శిగా గోపి నియామకం



**పెద్దపల్లిజిల్లాప్రతినిధి సెప్టెంబర్11, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుడ్ల శ్రీనివాస్ (సాక్షి స్టాఫ్ రిపోర్టర్) ఎన్నికయ్యారు. గురువారం రీక్రియేషన్ క్లబ్బులో ప్రెస్ క్లబ్ ఎన్నికల నామినేషనులు, ఉపసం హరణలు జరిగాయి. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడి బాద్యత కోసం రెండు నామినేషన్లు దాఖలు కాగా, ఒకరు పోటీ నుండి విరమించుకున్నారు. దీంతో గుడ్ల శ్రీనివాస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల ఇండ్లస్థలాలు, ఇండ్లకోసం పాటుపడతానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి గోపాల్ (టివి5), ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), తిర్రి తిరుపతి గౌడ్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా ఆరెళ్ళి మల్లేష్ (వార్తా), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జంగిలి రాజు యాదవ్ (హెచ్ఎం టివి), సహాయ కార్యదర్శులుగా ఆర్కూట మల్లేష్ యాదవ్ (నమస్తే తెలంగాణ) , కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్), అనకట్ల ప్రసాద్ (360 న్యూస్), కార్యవర్గ సభ్యులుగా మర్రి సతీష్ రెడ్డి (సాక్షి), తిర్రి శంకర్ (99న్యూస్), సంకె రాజు (మహా టివి), నాగిశెట్టి శ్రీనివాస్ (24క్ష7), కొయ్యడ తిరుపతి (నమస్తే తెలంగాణ) సాబీర్ పాషా (మనం), తిర్రి సుధాకర్ గౌడ్ (సిటికేబుల్), మాచర్ల వంశీక్రిష్ణ (ఐన్యూస్), నగునూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), తూర్పాటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎర్రోజు వేణుగోపాల్, సహాయ అధికారులుగా బందెల రాజశేఖర్, తంగళ్ళపల్లి మధుసూధన్ ఎన్నికలు నిర్వహించారు.

# గ్రూప్ పోస్టులను రద్దుచేసి తిరిగి పరీక్షలు చేపట్టాలి

## బిఆర్ఎస్వి నేతల డిమాండ్..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్11(ప్రజాజ్యోతి):** హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపదెబ్బని మాజీ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజోజుల శివకుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ అన్నారు. గ్రూపువన్ పోస్టుల మిరిటులిస్టును హైకోర్టు రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బసుస్టాండు వద్దగల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఇరువురు మాట్లాడుతూ, గ్రూపువన్ పోస్టులకు తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ కలెక్టర్, డిఎస్పి, ఆర్టీవో, డిపిఓ వంటి జిల్లాస్థాయి పోస్టులకోసం నిరుద్యోగులు చాలారోజులుగా కష్టపడి పరీక్ష రాయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్జామ్ నిర్వహించిన తీరు, సెంటర్ల తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. రెండు సెంటర్లలో 71మందికి మెరిట్ వస్తే, మిగతా 26సెంటర్లలో 139కి మెరిట్ రావడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుమీడియంలో చదివిన వారికి తక్కువ మందికి మెరిట్ రావడం నిరుద్యోగులను కలవరపరిచిందనీ, అంతేకాకుండా తెలుగుమీడియంలో పరీక్షరాసిన 8,694మందిలో కేవలం 56మందికి మాత్రమే మెరిట్ రావడం ఘోరమన్నారు. తెలుగుమీడియం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ, ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, కొమ్ము సతీష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్, వెన్నం రవీందర్, శ్రీను, రాజు, మల్లేష్, శంకర్, రమేష్, సుధాకర్, మనోజ్, నారాయణ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ జిల్లాలో ‘మెటా ఫండ్’ పేరిట భారీ మోసం

## ప్రధాన నిందితుడి పరారీ,నలుగురు అరెస్ట్




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి:** కరీంనగర్ జిల్లాలో ‘మెటా ఫండ్’ అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను గురువారం కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి, మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడు రెట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి సుమారు యాభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు వసూలు చేశారు. సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీ రామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన క్రమంలో, కరీంనగర్ పోలీసులు కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీధర్ (55), తులసి ప్రకాష్ (56), దాసరి రమేష్ (59), మరియు దాసరి రాజు (39) లను అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు.ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్ రావు ఇంకా పరారీలో ఉన్నాడు.సాధారణ ప్రజలు ఇటువంటి ‘మూడు రెట్లు లాభం’ , ఇన్వెస్ట్మెంట్ స్కీములు, నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకొనుటలో కృషి చేసిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఆర్ .ప్రకాష్, ఎస్సైలు తోట తిరుపతి, నేరేళ్ళ రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫా లను పోలీసు కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్నకొండ జెడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థుల హౌస్‌ల ఏర్పాటు





**చొప్పదండి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులచే నాలుగు హౌస్ లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ వీటిముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులలో జట్టు నాయకత్వ లక్షణాలు, టీం స్పిరిట్ పెంపొందించడమని తెలిపారు. ఈ నాలుగు గ్రూపుల పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలు, పనులలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయడం, వారి మధ్యలో పోటీ తత్వం పెంచడం తద్వారా వారిలో పని పట్ల గౌరవం తోటి వారిలో ఎలా కలిసి పనిచేయడం లాంటి లక్షణాలు విద్యార్థులలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పాఠశాల హెడ్ బాయ్ గా డి. రాజా, హెడ్ గర్ల్ గా మేఘన అబ్దుల్ కలాం జట్టు కెప్టెన్ గా అభిషేక్, శకుంతలాదేవి కెప్టెన్ గా జి. శ్రీజ,సివి రామన్ జట్టు కెప్టెన్ గా అభిషేక్, రవీంద్రనాథ్ ఠాగూర్ జట్టు కెప్టెన్గా టి.అరుణ్, టీం మెంటార్ టీచర్లుగా లక్ష్మణ్ కుమార్, రాజమౌళి,హరిత, ఉమారాణిలను ఎన్నుకున్నారు.

# బండి సైకిళ్ల పంపిణీ చేసిన రెడ్డ బోయిన గోపి



**గంభీరావుపేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** సిరిసిల్ల జిల్లాలోని గంభరాపేట మండలంలో గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్ పంపిన 111 సైకిళ్లను పంపిణీ చేశారు ప్రభుత్వ పాఠశాలలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పిల్లలకు ఇది మొదటి ఆస్తి అని అన్నారు ప్రధాని మోడీ స్ఫూర్తితో బండి సంజయ్ తన బర్తడే సందర్భంగా విద్యార్థులకు సైకిలు పంపిణీ చేశారన్నారు మరికొన్ని రోజుల్లో ఫస్ట్ క్లాస్ నుండి సిక్స్ క్లాస్ వరకు స్కూల్ బ్యాగు మరియు నోట్ బుక్స్ ఒక వాటర్ బాటిల్ ఒక కంపాస్ బాక్స్ ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ మమత దేవయ్య భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షుడు కోడి రమేష్ ప్రసాద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శులు విగ్నేష్ మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి పత్తి స్వామి లక్ష్మీపురం రాజు గౌడ్ , కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ రాజు రెడ్డి నాగరాజు రాజు హుస్సేన్ దోమకొండ కృష్ణ కాంత్ నరసింహులు శ్రీనివాస్ ఎల్లెందుల రాజు సత్యం స్వామి భాస్కర్ నాయక్ దేవేందర్ నాయక్ శ్రావణ్ రాకేష్ నాయక్ రాజు

# అప్పుల బాధతో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య



**రామడుగు,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)** అప్పుల బాధ తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతి చెందిన ఘటన రామడుగు మండలం మోతే గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మోతే గ్రామానికి చెందిన బత్తిని తిరుపతి గత కొద్ది నెలలుగా రియల్ ఎస్టేట్ రంగంలో వ్యాపారం చేస్తూ తన కుటుంబాన్ని పోషించాడని, గత కొద్ది నెలలుగా వ్యాపారం కలిసి రాకపోవడంతో అప్పుల పాలై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కాగా తిరుపతి భార్య మనోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన వ్యక్తిపై కేసు నమోదు,రిమాండ్

**అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**ఎస్సై ఉపేంద్ర చారి**



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు గురువారం తన సిబ్బందితో కలిసి బద్దెనపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బద్దెనపల్లి నుండి తంగళ్ళపల్లి కి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ టీఎస్ 04 ఎఫ్ డీ 4762 పట్టుకొని తనిఖీ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అయిన తాళ్లకొండ నరేంద్రబాబు ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలించడంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నరేంద్రబాబు ను రిమాండ్ కు తరలించగా, సిరిసిల్ల కోర్టు నేరస్తుని కి జ్యుడిషియల్ రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. తంగళ్ళపల్లి మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ స్పష్టం చేశారు.

## వానరానికి అంత్యక్రియలు చేసిన బిజెపి నాయకులు

కాల్వ శ్రీరాంపూర్
ప్రజాజ్యోతి సెప్టెంబర్ 11



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వానరం కరెంట్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి గురువారం రోజున చెందింది. స్పందించిన బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి వానరానికి అంత్యక్రియలు చేపట్టారు ఈ కార్యక్రమంలో పని నరేష్ తదితరులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్ ఎస్ హెచ్ఓగా కోత్వాల్ రమేష్



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి:** కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా డీఎస్పీ కోత్వాల్ రమేష్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఈ పదవిలో ఉన్న డీఎస్పీ వరాల నరసింహారెడ్డి హైదరాబాద్ సిసిఎస్ కి బదిలీ కావడంతో, ఆసిఫాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లో డీఎస్పీగా పనిచేసిన కోత్వాల్ రమేష్ కరీంనగర్కు నియమించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, డీఎస్పీ కోత్వాల్ రమేష్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఇతర ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు,కోత్వాల్ రమేష్ 1996 బ్యాచ్కు చెందిన సబ్ఇన్స్పెక్టర్ అధికారి. పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, విశేషమైన అనుభవాన్ని సంపాదించారు.కరీంనగర్లో సైబర్ నేరాల నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

**- ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లతో పిల్లల వ్యక్తిగత అభివృద్ధి**

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని, చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మంథని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ మంచు లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా పిల్లల వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఎదగడంతోపాటు రాణించడానికి వీలవుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నట్లు మంత్రి వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ముందుకు వస్తున్న మంచు లక్ష్మి, టీచ్ ఫర్చేంజ్ ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ మంథనిలో 6 తరగతి గదులను డిజిటల్ సౌకర్యాలతో అమర్చామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 51 క్లాస్రూమ్స్ను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో సంస్థను స్థాపించామని, భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో విస్తరించేలా కృషి చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు ఈ సౌకర్యాలను వినియోగించి పిల్లల్లో మార్పు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలిసి మంథనిలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించే ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంథని, రామగిరి, కమాన్పూర్ మండలాల్లో ఎంపికైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్డిఓ సురేష్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, తహసిల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ శశికళ, ప్రజాప్రతినిధులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకుసాగాలి

**- విభాగ్ సంఘటన కార్యదర్శి రామకృష్ణ - ఏబివిపి నూతన కార్యవర్గం ఎన్నిక..**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా ఏబివిపి కార్యకర్తలు ముందుకు సాగాలని విభాగ్ సంఘటన కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి జిల్లాకేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ, 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనకై ఏబివిపి పనిచేస్తోందని తెలిపారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ, విద్యార్థుల గొంతుకగా మారి అనేక ఉద్యమాలను సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. 77వసంతాలు పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించందని పేర్కొన్నారు. పాఠశాలస్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతీ విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ, దేశహితం కోసం పనిచేయడం లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ పెద్దపల్లి నగర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నగర కార్యదర్శిగా జంగంపల్లి అరవింద్, జోనల్ ఇంచార్జీలుగా గోనె దినేష్, గణేష్, ప్రభాస్, నగర ఉపాధ్యక్షులుగా అరుణ్ తేజ, విగ్నేష్, విక్రాంత్, ఆకాష్, నగర సంయుక్త కార్యదర్శిలుగా జశ్వంత్, వాసు, వినోద్, హరేందర్, నగర హాస్టల్స్ ఇంచార్జీగా ఆదిత్య, సోషల్ మీడియా ఇంచార్జీగా వాసు, నగర కార్యవర్గ సభ్యులుగా విష్ణువర్ధన్, వివేక్, అరవింద్, ఎస్ఎఫ్డి కన్వీనరుగా అభిరామ్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనరుగా శివ, హాస్టల్స్ కన్వీనరుగా సాయిచరణ్ నియమితుల య్యారు. అనంతరం నగర కార్యదర్శి జంగంపల్లి అరవింద్ మాట్లా డుతూ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో తనవంతు పాత్ర పోషి స్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఓమేష్, ఎస్ఎఫ్డి రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఈద్లాపూర్ ఓదెల మండలంలోని షానకొండ పల్లె గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున పరామర్శించి సంతాపం విలవిచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి బద్రి సందీప్ తదితరులు ఉన్నారు

# చేనేత కార్మికుని పై కేసు సరికాదు : మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**చొప్పదండి, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలోని ఘర్షకుర్తి గ్రామంలో చేనేత కార్మికుని పవన్ లూమ్స్ పై విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఘర్షకుర్తి గ్రామపవర్లూమ్స్ వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరల తరహా గుడ్డ ఉత్పత్తి ఆర్డర్లు కల్పించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు.బిఆర్ఎస్ పాలనలో, కేసీఆర్ హయాంలో గర్శకుర్తి గ్రామంలోని పవర్ లూమ్స్ కు 2022 లో 17 ఎస్ ఎస్ ఐ యూనిట్లుగాను 20 లక్షల మీటర్ల బతుకమ్మ చీరల ఉత్పత్తికి ఆర్డర్ కల్పించగా, 2023 లో 33 ఎస్ ఎస్ ఐ యూనిట్లకుగాను, 32 లక్షల 26 వేల 750 మీటర్ల బతుకమ్మ చీరల ఉత్పత్తికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డర్లు కల్పించిందని, అదేవిధంగా 2 లక్షల 13 వేల 860 మీటర్ల స్కూల్ యూనిఫామ్స్ బట్ట ఉత్పత్తికి ఆర్డర్ ఇవ్వగా, 24 వేల మీటర్ల రంజాన్ గుడ్డ ఉత్పత్తులకు ఆర్డర్ కల్పించడం జరిగిందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన బతుకమ్మ చీరల ఆర్డర్లతో ఎంతో ధీమాగా చేనేత, పవర్ లూమ్స్ కార్మికులు జీవనోపాధి పొందారు. ఎంతో ధీమాగా బతికిన చేనేత కుటుంబాలు ప్రస్తుత ప్రభుత్వం పవర్ లూమ్స్ కు బతుకమ్మ తరహా గుడ్డ ఉత్పత్తికి ఎటువంటి ఆర్డర్లు కల్పించక, పనులు లేక అవస్థ పడుతున్నారని, ఓ వైపు బతుకమ్మ చీరల ఆర్డర్లు లేక నేతన్నలు అవస్థ పడుతుంటే మరో వైపు చేనేత జౌళిశాఖ విజిలెన్స్ అధికారులు పవర్ లూమ్స్ గుడ్డ ఉత్పత్తులపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారని, పనులు లేక ఇబ్బందులు పడుతున్న నేత కార్మికులు ఇవే పరిస్థితులు కొనసాగితే ఆకలి చావులు, ఆత్మహత్యలు గతంలో లాగా పునరావృతం కాక తప్పవు అని హెచ్చరించారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల తరహా గుడ్డ ఉత్పత్తులకు ఆర్డర్లు కల్పించి నేత పరిశ్రమలను ఆదుకోవల్సిన అవసరం ఉందని,హ్యాండ్ లూం రిజర్వేషన్ అఫ్ 1985 ఆర్టికల్ ఫర్ ప్రోడక్షన్ యాక్ట్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విజిలెన్స్ అధికారులు చేనేత కార్మికులపై పెట్టిన కేసులు మాఫీ చేయాలని, బతుకుదెరువు లేక ఎటువంటి గుడ్డ, చీరలు తయారు చేసిన దాడులు చేయొద్దని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సూచించారు.

# కృత్రిమ మేధస్సు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చర్యలు

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**





**ముత్తారం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), సెప్టెంబర్-11:** కృత్రిమ మేధస్సు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్, ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్ఎంఎస్ పుస్తకాల పంపిణీ, టి ఫైబర్ ద్వారా గ్రామానికి ఏర్పాటుచేసిన సీసీటీవీ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ప్రతి ఇంటి వద్ద టి ఫైబర్ కనెక్షన్ అందించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో ఏఐ ల్యాబ్ ద్వారా ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందుతుందని అన్నారు.హైదరాబాద్ లోని ప్రముఖ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మారుమూల ముత్తారం ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యం కల్పించేందుకు ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసింగ్ అందజేశారు. అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ లోని టీ ఫైబర్ ద్వారా హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానమైన టెక్నాలజీని ప్రారంభించారు. అంతకుముందు ముత్తారం మండలంలోని దర్యాపూర్ వద్ద 2 కోట్ల 80 లక్షల, పోతారం వద్ద రెండు కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముత్తారం తాసిల్దార్ కార్యాలయంలో 18 మంది కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా ముత్తారం మండలంలోని పలు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల మరమత్తు కోసం రెండు కోట్ల 81 లక్షలతో చేపట్టిన పనులను మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# పరామర్శ



**బీర్పూర్, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి)** బీర్ పూర్ మండలంలోని తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన నాయకులు బర్ల చిన్న రాజేశం తల్లి లచ్చవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కొల్వాయి గ్రామానికి ఎనగందుల శ్రీనివాస్ పాక్స్ వైస్ చైర్మన్ తండ్రి అక్కపెల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## అంగన్వాడి పిల్లలకు మొక్కలపై అవగాహన



**మెట్ పల్లి, సెప్టెంబర్11, ప్రజాజ్యోతి ప్రతినిధి:** పట్టణంలో ఇంద్రనగర్ అంగన్వాడి సెంటర్కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ మేడం పిల్లలకు మొక్కలపై సృజనాత్మ కతను కల్పిస్తూ మొక్క బొమ్మను దించి పిల్లలు వారు తీసుకువచ్చిన మొక్క భాగాలను ఆబొమ్మపై పెట్టే విధంగా ప్రోత్సహిస్తూ పిల్లలందరితో మొక్క ఖండాలను ఆకులను పిల్లలు గుర్తుపట్టే విధంగా, తెలిపే విధంగా గుర్తులను పిల్లలతో పలికిస్తూ పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ఆయా పద్మ, పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు.

## ఉచితంగా పశు వైద్య శిబిరం



**మెట్పల్లి, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి ప్రతినిధి :** మెట్ పల్లి మండలం ఆరపేట గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా పశువైద్య, పశుసంవర్ధక శాఖ, పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, పొదుగు వాపు వ్యాధి మరియు అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం అలాగే పేడ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ, ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ విశాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికాంత్ పశువుల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమాదేవి,ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల
# నిర్మాణం పూర్తి చేయాలి

**ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలపండి**

**ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**మల్లాపూర్ సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి:**
ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేయాలని అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని చిట్టాపూర్, ముత్యంపేట గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పూర్తిస్థాయిలో త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్ ఇంజనీరింగ్ పంచాయితీ అధికారి లక్ష్మణరావు హౌసింగ్ పీడీ ప్రసాద్ ఎమ్మార్వో రమేష్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి ఎంపీఓ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్ల పట్టివేత



**మల్లాపూర్ సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి:**
మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు మల్లాపూర్ ఎస్ఐ రాజు తమ సిబ్బందితో ఆకస్మికంగా దాడులు నిర్వహించగా ముగ్గురు పేకాట రాయులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రూ.34,940 నగదు స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లా డుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పేకాట స్థావరాలపై ప్రత్యేక నిగా ఉందని, పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పల్లె దవాఖానాతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**కాటమయ్య కిట్లు గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష..**

**ప్రభుత్వం తో కలిసి పనిచేస్తా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా : ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**





**బీర్ పూర్, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా బీర్ పూర్ మండలం కొల్వాయిగ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖా నాను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం రామాలయ కళ్యాణ మండపంలో 72 మంది గీతా కార్మికులకు గాను 100 శాతం సబ్సిడీతో కాటమయ్య కిట్లను పంపిణీ చేసి బీర్ పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 5 లక్షల 80 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాటమయ్య కిట్లు గీతా కార్మికుల పాలిట శ్రీ రామ రక్ష గీతా కార్మికుల వృత్తి సాహసోపేతమైనది అని గీతా కార్మికులకు ఎల్లప్పుడూ అన్ని విధాలుగా అండగా ఉన్నా మండలంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగింది అని తెలిపారు. పల్లె దవాఖాన తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని. రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి అని అన్నారు. తుంగూర్ గ్రామంలో నూతన కస్తూర్బా పాఠశాల ఏర్పాటు శాశ్వత భవనం కూడా నిర్మిస్తాం అని తెలిపారు. ప్రభుత్వం తో కలిసి పనిచేస్తా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా. రోళ్ళ వాగు ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తున్నా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అధికారులు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అరవింద్ సహకారం తో పూర్తి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ ప్రమోద్, జిల్లా సంక్షేమ అధికారి సునీత, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాస్, ఎంపీడీవో భీమేష్, కే.డీ.సీ.సీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మహంకాళి రాజన్న, గౌడ సంఘం అధ్యక్షుడు రామచంద్రం గౌడ్,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ప్రజలు, అధికారులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# మినీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

- **నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి**
- **ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**
- **భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**





**మల్లాపూర్ సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి:**
పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను వారికి కల్పించే వసతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్య ప్రమాణాలు, మౌలిక సదుపాయాల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని,సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని భావితరాలకు అవసరమైన విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీ విషయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి సానిటేషన్ చేయించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీనివాస్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజ్ కుమార్, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శశికుమార్ రెడ్డి, ఎంపివో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తను హతమార్చిన అల్లుడు

- **కుటుంబ కలహాల్లో మహిళ దారుణ హత్య**
- **నిందితుడిని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**మల్లాపూర్ సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి:**
కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లుడు అత్తను హతమార్చిన ఘటన కలకలం రేపింది. సిఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన తొర్తి రాజశేఖర్(35) అదే గ్రామానికి చెందిన అనూష తో ఏడెళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహానంతరం రాజేశేఖర్ కట్నం కోసం వేదించడం, ఇంట్లో ఆర్థిక సమస్యలు మధ్యానికి బానిసై తరచు గొడవలు జరిగాయి. ఈ క్రమంలో పలుమార్లు గ్రామ పెద్దమనుషుల సమక్షంలో రాజశేఖర్ ను మందలించినప్పటికి తీరు మారలేదు. సెప్టెంబరు 6న రాత్రి సమయంలో గొడవ చేసిన రాజశేఖర్ అత్త హనుమక్క(48)ను రోకలి మాసుతో కొట్టడంతో బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. ఈ దాడిలో భార్య,అనూష కి, గ్రామపెద్ద కు గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగ చికిత్స పొందుతూ రాజశేఖర్ అత్త హనుమక్క సెప్టెంబర్ 9న మరణించగా మృతురాలి కూతురు అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ అనంతరం సెప్టెంబరు11న నిందితుడు రాజశేఖర్ ను రిమాండ్ కి తరలించినట్లు సిఐ తెలిపారు.